# న్యూస్ ఇండియా తెలుగు


NEWS INDIA TELUGU Telugu daily

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 | సంచిక :197 | ప్రచురణ : హైదరాబాద్ | బుధవారం,27-05-2026 | పేజీలు: 8 | వెల : 3- 00


## దేశంలో అసహజ జనాభా మార్పు

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి



అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత

వివరాలు 2లో..

## చొరబాటు దారులూ పారిపోండి

- వెళ్లగొట్టక ముందే పారిపోతే మంచిది
- జైల్లో పెట్టి తిండి పెట్టేది లేదు
- బంగ్లాదేశ్ వలసదారులకు సీఎం సువేందు హెచ్చరిక
- సరిహద్దుల వద్దకు చేరుకుంటున్న అక్రమ వసలదారులు



పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలస దారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలసదారుల పై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఎం బెంగాల్ సీఎం సువేందు అధికారి చొరబాటుదారులకు తీవ్ర హెచ్చరికలు

వివరాలు 2లో..

## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు.

వివరాలు 2లో..



## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు

భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

# అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాము. ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరినీ ఈ పథకంలో భాగస్వాములను చేస్తాము. సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లను అతికించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించాము.

- భట్టి విక్రమార్క

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

వివరాలు 2లో..

# తెలంగాణలో అవినీతి రాజ్యం

అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్

శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్

సింగరేణిలో కోట్ల రూపాయల బొగ్గు మాయం

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ సంచలన ఆరోపణలు



తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూములు అక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్మకమా÷--÷--లు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా?

వివరాలు 2లో..



# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ

కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..

# దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మరో 47 మంది మావోలు



- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే
- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి
- మావోలకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పిలుపు
- పోలీసులకు లొంగిన మావోలకు చెక్కులు అందచేత

మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

వివరాలు 2లో..

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి

సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు



భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల

వివరాలు 2లో..


## చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి!

ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చ్ ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జెం÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై–రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ పక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ పక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ పక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా



మొదటిపేజీ తరువాయి..

ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా–శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అవినీతి రాజ్యం



మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో – సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.



## వాహనదారులపై మళ్లీ పిడుగు

మొదటిపేజీ తరువాయి..

అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా.. అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

## గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ అధినేత కవిత

మొదటిపేజీ తరువాయి..

కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన



భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.

# దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మరో 47 మంది మావోలు



మొదటిపేజీ తరువాయి..

మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ. 25 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.




2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.

## చొరబాటు దారులూ పారిపోండి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలని దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రుంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని.. వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. వారికి ఆశ్రయమిచ్చి, తిండి పెట్టడానికి వారేమైనా మన బంధువులా అని ప్రశ్నించారు.

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన



మొదటిపేజీ తరువాయి..

మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా బీజేపీ మాత్రమే మార్చగలదని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతి రహితమైన పరిపాలనను బీజేపీ మాత్రమే అందిస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## దేశంలో అసహజ జనాభా మార్పు

మొదటిపేజీ తరువాయి..

వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

చొరబాటు దారులూ పారిపోండి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ

టీయూడబ్ల్యూజే
అధ్యక్షుడు విరా

హనుమకొండ జిల్
మే 26 (ప్రజా

మారుతున్న కాలానికి అను
సాంకేతిక పరిజ్ఞానాన్ని అ
నైపుణ్యాన్ని మరింత మె
తెలంగాణ రాష్ట్ర మీడియా
శ్రీనివాస్‌రెడ్డి అన్నారు
హైదరాబాద్‌లోని తెలంగాణ
భవనంలో హనుమకొండ
టీయూడబ్ల్యూజే కమిటీ ప్ర
మర్యాదపూర్వకంగా కలిశా
జిల్లా అధ్యక్షుడు గడ్డం కే
ఊటుకూరు సాయిరా

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం..



**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, మే 26, న్యూస్ ఇండియా ప్రతినిధి:** ఇబ్రహీంపట్నంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాచం సత్యనారాయణ హాజరయ్యారు. అలాగే టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు డబ్బికారి శ్రీనివాస్, బర్ల జగదీశ్వర్ యాదవ్ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ చైర్మన్ బండి మహేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, కో-కన్వీనర్లు మడుపు వేణుగోపాలరావు, సూరమోని సత్యనారాయణ, ఆముదాల యాదగిరి, పసునూరి వినోద్ గుప్తా, తాళ్ల వెంకటేష్ గౌడ్, మంత్రి నరసింహ, హనుమండ్ల కిష్టయ్య, హనుమండ్ల సత్యనారాయణ, కొంద్రు రఘుపతి, బచ్చు శ్రీనివాస్ గుప్తా, రఘుపతి ఆరుట్ల, లాలాగారి జంగయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే టీజీ ఆర్టీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, చెరుకూరి నరసింహ, సూరంపల్లి కాళిదాస్ సాగర్, జర్నలిస్టు నాయకులు చీమల రామకృష్ణ యాదవ్, అచ్చన్న శంకర్, సర్పంచులు శ్రీశైలం, దూసరి రమేష్, ముదిగొండ అజయ్, ముదిగొండ రవి, మహిళా నాయకులు, డాక్టర్ జేఏసీ నాయకులు అశోక్, ఉద్యోగ జేఏసీ నాయకులు మహ్మద్ గౌస్, ఆదిల్, జక్క సంపత్, బసపురం శేషగిరి తదితరులు పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలను నాయకులు కొనియాడారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం సంఘం మరింత కృషి చేస్తుందని తెలిపారు.

## ఎండ తీవ్రతకు పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి: ఎస్పీ

కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో ఎస్పి రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం (న్యూస్ ఇండియా ప్రతినిధి) మే 26**:నేర సమీక్ష సమావేశం కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులతో జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మంగళవారం జిల్లా రోహిత్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని రహదారులపై, పెట్రోలింగ్, గస్తీ ఇతర విధులను నిర్వహించు అధికారులు మరియు సిబ్బంది వేసవికాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. విధులు నిర్వహించు సిబ్బంది సమ్మర్ కిట్లను క్యారీ చేయాలని డిహైడ్రేషన్కు గురికాకుండా తరచుగా మంచినీటిని తీసుకుంటూ ఉండాలని ప్రజా సేవతో పాటు ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్త వహించాలి అని సూచనలు చేశారు. అదేవిధంగా రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రత ఏర్పాట్లును చూడాలని, పశువుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టుల వద్ద గస్తీ పెంచాలని సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకుని సమగ్ర దర్యాప్తు చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి,కరుణాకర్, ప్రతాప్, ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్ ఇండియా బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, మే 26, న్యూస్ ఇండియా ప్రతినిధి:** హైదరాబాద్ నగర శివారులోని ఔటర్ రింగ్ రోడ్డుపై సోమవారం ఎయిర్ ఇండియాకు చెందిన బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద అంబర్పేట సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటనతో ఓఆర్ఆర్పై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. సమాచారం మేరకు.. శంషాబాద్ నుంచి పెద్ద అంబర్పేట వైపు వెళ్తున్న ఎయిర్ ఇండియా బస్సు వెనుక భాగం నుంచి ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డుపక్కన నిలిపివేయగా, క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో అక్కడుగా వెళ్తున్న వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్, క్లీనర్ అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే బస్సు దిగిపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కుసంగి గ్రామంలోని రాయల్ ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్ ఆకస్మికంగా తనిఖీ



మెదక్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ నాగేష్ టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్ నాయక్

**న్యూస్ ఇండియా (టేక్మాల్ రిపోర్టర్ జైపాల్ మే26)** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో రైస్ మిల్లును అకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ నాగేష్ లారీలు లోడింగ్ అన్లోడింగ్ ఆలస్యం కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుసంగి గ్రామంలోని రాయల్ ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాహాసిల్దార్ తులసీరాం తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లను వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామనీ అన్నారు.

కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు.

ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ కలెక్టర్ నాగేష్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్ నాయక్ మండల అధికారులు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ ఫ్రూట్ మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన: ఎమ్మెల్యే, అధికారులు..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, మే 26, న్యూస్ ఇండియా ప్రతినిధి:**రంగారెడ్డి జిల్లా కోహెడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్రూట్ మార్కెట్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనులు, శంకుస్థాపన ఏర్పాట్లపై అధికారులు అక్కడే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జూన్ 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్రూట్ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు తాము వచ్చినట్లు చెప్పారు. పట్టాలు కలిగిన రైతులందరికీ ప్రభుత్వం తరపున న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమం విజయవంతానికి రైతులు సహకరించాలని కోరారు.

మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభకు పెద్దఎత్తున రైతులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వమని అన్నారు. రైతులతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపామని, ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరూ అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని, స్థానిక ప్రజల భవిష్యత్తుకు ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సమస్యలపై అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 3న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు. సందర్భంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కరాచారి, డైరెక్టర్లు దోమలపల్లి అంజయ్య, పన్యాల జైపాల్ రెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఉన్నత శ్రేణి అధికారి శ్రీనివాస్, అధికారులు తదితరులు హాజరయ్యారు.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాం



- కూనంనేని సహకారంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతాం
- ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం మా బాధ్యత
- 12వ డివిజన్లో తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా ఒకేదఫా మూడు బోర్లు మంజూరు
- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం..
- ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తాం
- కార్పొరేషన్ పరిధిలోని ప్రజల సేవ చేయడమే ఏకైక ధ్యేయం
- కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్

**కొత్తగూడెం(న్యూస్ ఇండియా ప్రతినిధి)మే 26** :కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం కల్పించే దిశగా కీలక చర్యలు కొనసాగుతున్నాయని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని 12వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో మంగళవారం ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన మూడు నూతన బోర్లను మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నామని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ముఖ్యంగా 12వ డివిజన్, భగత్‌సింగ్‌నగర్ ప్రజలకు తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే తాము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజాసేవే తమ ధ్యేయమని, ఇందుకోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తామని వివరించారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నాయకులు భవాని ప్రసాద్, సాంబిరెడ్డి, 12వ డివిజన్ కార్పొరేటర్ నాగలక్ష్మి, 53వ డివిజన్ కార్పొరేటర్ బండి నరసింహారావు, 49వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్, 12వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ ప్రజలు, కొత్తగూడెం కార్పొరేషన్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడుగా కుదుర్ల నాగరాజు



**నర్సింహులపేట,న్యూస్ ఇండియా ప్రతినిధి (సాయి)** నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లుగా మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామన్నగూడెం గ్రామ మున్నూరు కాపు అధ్యక్షుడిగా కుదుర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం జన్నయ్య, ఉపాధ్యక్షుడిగా సురనేని మల్లయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుదుర్ల నాగరాజు మాట్లాడుతూ ఈ ఎన్నికకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## బండ్లగూడలో “మీ సురక్ష” అవగాహన కార్యక్రమం..




**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, మే 26, న్యూస్ ఇండియా ప్రతినిధి:**నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న ఇందు ఆరణ్య అపార్ట్‌మెంట్స్‌లో “మీ సురక్ష” కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. శివనాగ ప్రసాద్, పి. దశరథ్ నాఖా సిబ్బంది, అలాగే దీజ-2 సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీ నగర్ ఏసీపీ శ్రీ కృష్ణయ్య హాజరై అపార్ట్‌మెంట్ నివాసితులను ఉద్దేశించి ప్రసంగించారు. “మీ సురక్ష” కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత, నమోదు మరియు ధృవీకరణ విధానం, అత్యవసర సేవల వినియోగం, మహిళలు మరియు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన, పోలీస్ సహాయక సేవలు మరియు హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై ఆయన వివరించారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తమ ప్రాంత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఏసీపీ సూచించారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు అధికారులతో పలు అంశాలపై చర్చించారు.

# మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.

జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# రాబందుల రాజ్యం మనకొద్దు..







**వనపర్తి : :** ఆదాని,అంబానీ లాంటి రాబందులను ప్రోత్సహిస్తూ నిరుపేదలను నిలువు ముంచుతోంది బిజెపి సర్కార్.ఇంధన పెంపుదలను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన ఎద్దుల బండ్ల నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ కేంద్ర బిజెపి సర్కార్ మొదటి భోగిలో మోదీ రెండో భోగిలో ఆదాని అంబానీ లాంటి వారు ప్రయాణిస్తూ దేశాన్ని రాబందుల పిక్కుతింటున్నారని ఈ డబల్ ఇంజన్ సర్కారుకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఎశ్రీఖ మేఘారెడ్డి, శివసేనరెడ్డి లు వనపర్తి లో ఎద్దుల బండ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం ఇంధనంపై పెంచిన రేట్లు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.గంటలు మోగిస్తే చప్పట్లు కొట్టినంత మాత్రాన నిరుపేదల సమస్యలు తీరవని, ప్రజలకు అధిక భారం లేకుండా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అధిక ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు.భారతీయ జనతా పార్టీ నాయకులు వనపర్తి లో ధర్నాలు చేయడం సరికాదని బాధ్యత యుతంగా వ్యవహరించి మోడీ ఇంటి ముందల ధర్నాలు చేసి రాష్ట్రానికి ఏదైనా మేలు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.మాయమాటలు చెప్పే అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ ఇప్పటికే మూడు పర్యాయాలు ఏడున్నర రూపాయలను పెట్రోల్ డీజిల్ పై పెంచిందని పేర్కొన్నారు.మోడీ సర్కార్ ఇంధనం ధరలను వెంటనే తగ్గించకపోతే జిల్లా మండల గ్రామస్థాయిలోని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి మెడలు వంచాల్సి వస్తుంది అన్నారు.టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మంచి దోస్తాన్ మైంటైన్ చేస్తున్నాయని వారి కార్యకలాపాలు నిరసిస్తూ మనం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుదేశంలోని 19 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వమే ఉందని మరి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయడం లేదంటూ నిలదీశారు.వడ్ల కొనుగోలు నీతులు చెప్పే నాయకులు వడ్ల కష్టాలు పెంచడానికి మీరు పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వాస్తవం కాదా అన్నారు.ఎఫ్ సి ఐ లకు, గోదాములకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టకపోగా పైపెచ్చు ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు.వారి నిరంకుష పాలనను నిరసిస్తూ అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి నరేంద్ర మోడీ సర్కార్ను ముట్టడించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి అనే ఇంజన్ ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో కేంద్రంలోనూ రాహుల్ గాంధీ మరో ఇంజన్ గా మారతారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్లు, వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్దయించిన పాల్గొన్నారు

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, మే 26: :** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్నెర్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. లి చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. లి హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలించింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారించుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

# ముందు వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఆర్టీసీ డ్రైవర్ పై వేటు

**జగిత్యాల:** వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఒక ఆర్టీసీ డ్రైవర్ పై వేటు పడింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి జగిత్యాలలో మంత్రి అడ్లురి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. నిరసన తెలుపుతుంటే ముందు వడ్లు కొనండని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన బస్ డ్రైవర్ పై వేటు వేసి డ్యూటీకి రావద్దని రిమూవల్ లెటర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇచ్చారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల గురించి మాత్రమే మాట్లాడానని డ్రైవర్ అశోక్ అంటున్నాడు. ఆర్ఎం నుంచి రిమూవల్ లెటర్ వచ్చిందని, డ్యూటీకి రావద్దని సూచించినట్లు వెల్లడించాడు.

# అరెస్ట్ కు సిద్ధం... బెయిల్ అడగను

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాను అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. "నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్‌కు సిద్ధం. చేసుకోండి" అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. "నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

### ఆయనంటే నాకు గౌరవం

ఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?" అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. "తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి" అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. "నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను.

# తెలంగాణ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల మద్దతు

: ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి కొల్లికి రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో ఘన స్వాగతం లభించింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో తన అనుభవాలను పంచుకున్నారు. అక్కడ క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి పనిచేసిన విధానాన్ని వివరిస్తూ, ప్రజలు గత ప్రభుత్వంపై విసుగుచెంది మార్పు కోసం బీజేపీకి అవకాశం ఇచ్చారని తెలిపారు. బీజేపీ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం, హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకం, పార్టీ అధ్యక్షుడు శ్రీ నితిన్ నబిన్ కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు.తెలంగాణలో కూడా ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనపై నిరాశ చెందారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు స్పష్టమైన మద్దతు ఇస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ అధ్యక్షుడు డాక్టర్ అడపా ప్రసాద్ మాట్లాడుతూ, "తెలంగాణలో వచ్చే దక్షిణ భారత బీజేపీ ప్రభుత్వం ఏర్పడే రాష్ట్రం అవుతుంది" అని అన్నారు. బీఆర్ఎస్ ,కాంగ్రెస్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, 2028లో ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇస్తారని తెలిపారు. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ పటేల్ మాట్లాడుతూ, బీజేపీ క్షేత్రస్థాయిలో బలమైన అనుబంధం కలిగిన పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ తెలంగాణ చాప్టర్ కన్వీనర్ విలాస్ రెడ్డి జంబుల మాట్లాడుతూ మాధవి కొల్లి అమెరికా పర్యటన విశేషాలను వివరించారు. బీజేపీ సంవత్సరాలుగా ఎలా బలోపేతం అయిందో తెలియజేస్తూ, 2028లో తెలంగాణలో కూడా బీజేపీ విజయపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయాయని విమర్శించారు. ప్రముఖ వ్యాపారవేత్త గోవింద్ రాజ్ గారు ఇటీవల మలక్‌పేట్‌కు చెందిన కార్యకర్త కరుణాకర్ మృతికి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సంతోష్ రెడ్డి, గుంజన్ మిశ్రా, అమిత్ పాండే, కృష్ణ మోహన్, ప్రసాద్, రాంరెడ్డి వేముల, రాజవర్ధన్ తదితర ప్రముఖులు, కమ్యూనిటీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజాసింగ్ ను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు

సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు చాలామందిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లక్ష్యంగా చేసుకుని కుచ్చుటోపీ పెట్టేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా పరిచయం చేసుకుని ఒక గుర్తు తెలియని వ్యక్తి మోసానికి తెరలేపగా, అప్రమత్తమైన రాజాసింగ్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఫేక్ కాల్ ఉదంతంపై ఆయన స్వయంగా ఒక వీడియోను విడుదల చేసి వివరాలు వెల్లడించారు.రాజాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం... నిన్న సాయంత్రం ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ సెక్రటరీ దిలీప్ కుమార్‌ని అంటూ పరిచయం చేసుకున్నాడు. "ప్రధాన మంత్రి వికసిత్ భారత్" పథకం కింద తెలంగాణలో ప్రతి నియోజకవర్గానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని, దీని ద్వారా నియోజకవర్గ యువతకు 50 శాతం సబ్సిడీతో రూ.10 లక్షల రుణాలు ఇస్తామని నమ్మబలికాడు. అన్నింటిలో ముందుండే మీరు ఈ స్కీమ్‌కు ఎందుకు అప్లై చేయలేదని ప్రశ్నిస్తూ.. ఇవాళ రాత్రిలోపే ఆధార్ కార్డ్ వివరాలు పంపాలని ఒత్తిడి చేశాడు.ఈ గడువు విధింపుతో అనుమానం వచ్చిన రాజాసింగ్... వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీఏకు ఫోన్ చేసి క్రాస్ చెక్ చేసుకున్నారు. ఆర్థిక శాఖలో దిలీప్ కుమార్ అనే అధికారి ఎవరూ లేరని, అసల

ు అలాంటి స్కీమే లేదని తేలడంతో అది ఫేక్ కాల్ అని నిర్ధారించుకున్నారు. నియోజకవర్గ ప్రగతి కోసమని ఆశపడి ప్రజాప్రతినిధులు ఇలాంటి మోసాల బారిన పడే ప్రమాదం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని రాజాసింగ్ హెచ్చరించారు. ఈ సైబర్ నేరగాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారు

జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## సంపాదకీయం

# స్వరం మారుతున్నది!

ఏ రాజకీయ పక్షానికైనా -ఆత్మను పునరావిష్కరించుకునే వేదిక ఉండాలి. తెలుగుదేశం పార్టీకి ఆ వేదిక -'మహానాడు'. నలభైయేళ్ల క్రితం ఎన్టీఆర్ తెలుగు ఆత్మగౌరవ నినాదంతో ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు, ఏటా కార్యకర్తలు ఒకచోట గుమిగూడి తమ సిద్ధాంతాన్ని, సంకల్పాన్ని, నాయకత్వాన్ని పునఃసమీక్షించుకునే ప్రజాస్వామిక సంప్రదాయాన్ని నెలకొల్పారు. నేడు, రేపు జరగబోయే మహానాడు ఆ సుదీర్ఘ సంప్రదాయంలో మరో మైలురాయి. ఒక తరంనుంచి మరో తరానికి బాధ్యత మారుతున్న చారిత్రక సంధిక్షణం -ఈ మహానాడు ప్రత్యేకత! ఈసారి రూపం కొత్తది. భారీ సభా వేదికలు, వేలమంది గుమిగూడే సంప్రదాయ దృశ్యానికి బదులు.. డిజిటల్ సాంకేతికత ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో ఏకకాలంలో మహానాడు జరగనుంది. పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయికి, బూత్‌స్థాయికి తీసుకెళ్లి, చివరి కార్యకర్త వరకూ నాయకత్వ సందేశాన్ని చేర్చాలన్న ఆధునిక ఆలోచనా విధానానికి ఇది ప్రతీక. సాంకేతికతను రాజకీయ సంస్థాగత బలంగా మలచగల తరం ఇప్పుడు పగ్గాలు చేపడుతోందన్న వాస్తవాన్ని చాటిచెప్పే నమూనా కూడా. కాని, రూపం మారినా మహానాడు స్ఫూర్తి అదే. తెలుగువారి ఆత్మగౌరవం, ప్రజా సంక్షేమం, అభివృద్ధి సంకల్పం -ఇవే పార్టీకి ఇప్పటికీ ఆత్మ. ఎన్టీఆర్ నాటిన విత్తనం, చంద్రబాబు మూడున్నర దశాబ్దాల నాయకత్వంలో మహావృక్షంగా ఎదిగింది. ఇప్పుడు ఆ వృక్షపు కొత్త చిగుళ్లు మహానాడు వేదికపై కనిపించబోతున్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న వేళ ఈ మహానాడు జరుగుతుండటం యాదృచ్ఛికం కాదు. ఇదొక సమీక్షా బిందువు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం మళ్లీ పట్టాలెక్కింది. పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక పునరుజ్జీవనం, ఉద్యోగ కల్పన, విద్యా నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన పునర్నిర్మాణ పనులపై మహానాడులో కీలక తీర్మానాలు చేయనున్నారు. వీటన్నింటి నేపథ్యంలో 'విజన్-2034'.. రాబోయే పదేళ్ల రాష్ట్ర అభివృద్ధి ముసాయిదా ఈ మహానాడు హృదయంగా నిలవబోతోంది.

ఇక్కడే ఒక సూక్ష్మమైన, లోతైన అర్థం దాగివుంది. 'విజన్-2034' అంటే వర్తమాన పాలననుదాటి, దశాబ్దపు భవిష్యత్తును ఊహించడం. ఆ భవిష్యత్తును రూపొందించి, దాన్ని కార్యరూపంలోకి తీసుకెళ్లగల నాయకత్వం ఎవరిదన్న ప్రశ్నకు మహానాడు సమాధానం ఇవ్వబోతోంది. దశాబ్దాల అనుభవం, యవ్వన శక్తి కలగలిసిన ఒక సమతుల్య నాయకత్వాన్ని పార్టీ ముందుకు తీసుకొస్తోంది. ఈ మహానాడుకు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ నేతృత్వం వహించడం -ఈ సందర్భాన్ని ప్రత్యేకంగా నిలబెట్టేదే! ఇదే -ఒకతరం మరో తరానికి బాధ్యతను అప్పగించే లాంఛనం. ఒకప్పుడు యువనేతగా రాజకీయ రంగంలో అడుగుపెట్టిన లోకేష్, నేడు మంత్రిగా, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో కేంద్రబిందువయ్యారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని ప్రతి మండలాన్ని ఆయన తన కాళ్లతో కొలిచారు. వేలాది కిలోమీటర్లు నడిచి ప్రజల కష్టాలను విన్నారు. అధికారంలోకి వచ్చి.. మంత్రిగా బాధ్యతలు చేపట్టాక విద్యారంగంలో సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ ద్వారా పరిపాలనా సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారు. మాటల్లో కాదు, చేతల్లో నాయకత్వాన్ని ప్రదర్శించే తత్వం లోకేష్‌ది. ఇప్పుడు మహానాడు వేదికపై 1,875 క్లస్టర్ ఇంఛార్జులతో ఆయన నేరుగా సమన్వయం చేయడం -క్షేత్రస్థాయి కార్యకర్తతో ఆయనకున్న అనుబంధం, పార్టీ యంత్రాంగంపై ఆయనకున్న పట్టు సుస్పష్టం. ఒక నాయకుడు పార్టీని ఆపాదమస్తకం తెలుసుకున్నప్పుడే, దాన్ని భవిష్యత్తువైపు నడిపించగలడు. ఆ సన్నద్ధతను లోకేష్ ఈ మహానాడు ద్వారా ప్రదర్శించబోతున్నారు.

రాజకీయాల్లో నాయకత్వ మార్పు సహజ ప్రక్రియ. ఎన్టీఆర్ ఒక యుగాన్ని సృష్టించారు. చంద్రబాబు ఆ యుగానికి ఆధునిక రూపమిచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక, పారిశ్రామిక చిత్రపటంపై నిలబెట్టారు. ఇప్పుడు ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తదుపరి తరంపై పడుతోంది. ఇది ఒక ఆకస్మిక మార్పు కాదు -క్రమంగా, పద్ధతిగా, పార్టీ ఆమోదంతో జరుగుతున్న సహజ సంక్రమణం. ఈ సంక్రమణంలో మహానాడు కీలక ఘట్టం. ప్రతి పెద్ద మార్పునకూ ఒక సన్నాహక వేదిక ఉంటుంది. కార్యకర్తల మనోభావాలను, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను, పార్టీ సంకల్పాన్ని ఒకే తాటిపైకి తెచ్చే వేదిక అది. మహానాడు--2026 సరిగ్గా ఆ పనినే చేయబోతోంది. భవిష్యత్ నాయకత్వం పగ్గాలు పూర్తిగా చేపట్టడానికి ముందు, పార్టీ యావత్తు ఆ నాయకత్వం వెనుక నిలబడే ప్రక్రియ ఇక్కడ మొదలవుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఈ తరం నాయకత్వానికి తొలి అగ్నిపరీక్ష. మహానాడు ద్వారా క్షేత్రస్థాయిలో కార్యకర్తను సన్నద్ధం చేయడం, పార్టీ యంత్రాంగాన్ని పునరుత్తేజితం చేయడం.. ఇవన్నీ కేవలం ఎన్నికల వ్యూహం కాదు. దీర్ఘకాలిక లక్ష్యానికి వేస్తున్న పునాదులు. ఆ లక్ష్యమేమిటో పార్టీ శ్రేణులకు, రాష్ట్ర ప్రజలకు అర్థం కాకుండా లేదు. మహానాడు ముగిసేసరికి తెలుగుదేశం పార్టీ ఒక కొత్త శక్తితో, కొత్త దిశతో బయటపడుతుంది. రెండేళ్ల పాలనా ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, 'విజన్ 2034' ద్వారా దశాబ్దపు అభివృద్ధి రూపురేఖలను ఆవిష్కరించడం, స్థానిక సంస్థల ఎన్నికలకు యంత్రాంగాన్ని సిద్ధం చేయడం -ఈ మూడింటినీ ఏకకాలంలో సాధించే వ్యూహాత్మక వేదిక ఇది.

అన్నింటికీమించి, ఈ మహానాడు ఒక సందేశాన్నిస్తోంది. తెలుగుదేశం పార్టీ తన భవిష్యత్తును స్పష్టంగా చూస్తోంది. అనుభవజ్ఞులైన నాయకత్వ మార్గదర్శకత్వంలో, యువ నాయకత్వం పగ్గాలు చేపట్టే దిశగా పార్టీ సన్నద్ధమవుతోంది. చరిత్రలో ప్రతి గొప్ప నాయకత్వ మార్పూ ఇలాంటి ఒక వేదిక మీదే తొలి అడుగు వేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం సాక్షిగా జరగబోతున్న ఈ మహానాడు -ఆ తొలి అడుగుగా చరిత్రలో నిలిచిపోవచ్చు!

కార్యకర్తలో కొత్త ఉత్సాహం, నాయకత్వంలో కొత్త శక్తి, పార్టీలో కొత్త దిశ -ఈ మూడింటి సంగమమే మహానాడు-2026. తెలుగు ప్రజల ఆకాంక్షలను మోసుకొస్తూ, ఒక తరం బాధ్యతను మరో తరం భుజాన మోసే ఈ ఘట్టం, రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మలుపుగా నిలిచిపోవడం ఖాయం. రేపు తెరలేచేది కేవలం మరో మహానాడు కాదు -అది కొత్త నాయకత్వ అధ్యాయపు తొలి పుట!

# హర్మూజ్.. ముడి వీడేనా!?




'యుద్ధం ఆగింది' అన్న మాట ఇంకా నోటినుంచి జారకముందే, దక్షిణ ఇరాన్ గడ్డపై మళ్లీ అమెరికా క్షిపణులు విరుచుకుపడ్డాయి! క్షిపణి స్థావరాలు, హర్మూజ్ సమీపాన మందుపాతరల పడవలే లక్ష్యం. ఒకవైపు 'ఒప్పందం చేతికందింది' అంటూ వాషింగ్టన్ ఊదరగొడుతుంటే, 'అంత తొందరేమీ లేదు' అంటూ టెహ్రాన్ ఖరాఖండిగా కొట్టిపారేస్తోంది. బందర్ అబ్బాస్‌ను దద్దరిల్లజేసిన పేలుళ్లు .. కాల్పుల విరమణ అనేది ఉత్త కాగితపు పులి అని నగ్నంగా నిరూపించాయి. ఆయుధాలు మౌనంగా ఉన్నాయంటే శాంతి కాదు, మరో పిడుగుకు ముందటి నిశ్శబ్దం మాత్రమే. మధ్యప్రాచ్యం నిప్పుకొలిమి అంచున బిక్కుబిక్కుమంటోంది!

కాల్పుల విరమణ నీడలో అనిశ్చితి పొంచివుంది. యుద్ధం ఆగిందని ప్రకటించిన చోటే మళ్లీ క్షిపణులు ప్రయోగమవుతున్నాయి. శాంతి ఒప్పందానికి మరికొన్ని రోజులే మిగిలాయని దౌత్యవేత్తలు అంటున్న వేళలోనే, దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి స్థావరాలపై, సముద్రంలో మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్న పడవలపై అమెరికా సైన్యం తాజాగా దాడులు చేసింది. ఆత్మరక్షణ కోసమేనని అమెరికా సెంట్రల్ కమాండ్ సమర్థించుకున్నా, కాల్పుల విరమణ అమల్లో ఉన్న సమయంలో హర్మూజ్ జలసంధికి సమీపాన ఉన్న బందర్ అబ్బాస్ నౌకాదళ కేంద్రం పరిసరాల్లో పేలుళ్లు మోగడం ఈ 'శాంతి' ఎంత పెళుసుగా ఉందో చాటిచెబుతోంది. ఏప్రిల్ 8నుంచి అమల్లోవున్న కాల్పుల విరమణ నిజానికి యుద్ధానికి ముగింపు కాదు. అది రెండు ప్రత్యర్థుల మధ్య నిరంతరం టిక్‌టిక్‌మంటున్న ఒక తాత్కాలిక విరామం మాత్రమే. ఒకవైపు ఒప్పందం దగ్గరగా ఉందని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో చెబుతుంటే, మరోవైపు ముసాయిదాలోని పదజాలంపై ఇంకా విస్తృత చర్చలు జరగాల్సి ఉందని, తక్షణమే ఒప్పందం కుదిరే అవకాశం లేదని ఇరాన్ స్పష్టం చేస్తోంది. 'మంచి ఒప్పందం కుదురుతుంది, లేదంటే అసలు ఒప్పందమే ఉండదు' అన్న అమెరికా అధ్యక్షుడి హెచ్చరిక, 'తొందరపడొద్దు' అన్న ఆయన ఆదేశం -ఈ రెండూ ఒకే నోటినుంచి వెలువడుతున్నాయి. యుద్ధభూమిలో మౌనం, చర్చల బల్లవద్ద ఉద్రిక్తత, ప్రకటనల్లో పరస్పర విరుద్ధత.. ఈ మూడింటి మధ్య మధ్యప్రాచ్యం ఊపిరి బిగబట్టి నిల్చుంది. ఫిబ్రవరి చివరలో మొదలైన ఈ ఘర్షణ నేటికీ పూర్తి ముగింపునకు రాకపోవడం, 'ఆగింది' అన్న యుద్ధం ఏ క్షణానైనా తిరిగి భగ్గుమనే ప్రమాదం ఉండటం.. ఇవే ప్రస్తుత పరిస్థితి ఆందోళనకర వాస్తవాలు.

ఈ సంక్షోభం ఇంత మొండిగా సాగడం వెనుక లోతైన నిర్మాణాత్మక కారణాలున్నాయి. మొదటిది హర్మూజ్ జలసంధి. ప్రపంచ చమురు రవాణాలో ఐదోవంతు ఈ ఇరుకైన నీటిదారి గుండానే సాగుతుంది. దాన్ని ఇరాన్ మూసివేయడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు ఎగబాకి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయి. ఇప్పుడు ఈ జలసంధిలోని మందుపాతరలను తొలగించి, యుద్ధానికి ముందున్న స్థితికి నౌకాయానాన్ని తిరిగి తీసుకురావడమే ఒప్పందపు కీలక అంశంగా మారింది. రెండోది -అణు ప్రశ్న. యుద్ధం ప్రారంభమయ్యే నాటికి ఇరాన్‌వద్ద 60 శాతం శుద్ధి స్థాయికి చేరిన దాదాపు 440 కిలోల యురేనియం ఉందని అంచనా. మరికొంత శుద్ధి చేస్తే అది అణ్వాయుధ స్థాయికి చేరుతుంది. ఈ నిల్వను తక్షణమే అమెరికాకు అప్పగించాలి, లేదా అక్కడికక్కడే నాశనం చేయాలన్న డిమాండ్ ఇరాన్‌కు మింగుడుపడని అంశం. మూడోది -విశ్వాస రాహిత్యం. యుద్ధం తొలి రోజే ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడిన ఇరాన్ సుప్రీం నాయకుడు అజ్ఞాతంలో ఉండటంవల్ల నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ మందగించిందని, అదే చర్చల జాప్యానికి ఒక కారణమని అమెరికా నిఘా వర్గాల అంచనా. పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో సాగుతున్న ఈ చర్చల్లో హర్మూజ్ నౌకాయాన స్వేచ్ఛ, ఇరాన్ అణు క్షిపణి కార్యక్రమం, ఆంక్షలు, పునర్నిర్మాణం, దీర్ఘకాలిక శాంతివంటి అంశాలు ఎజెండాలో ఉన్నాయి. ఈ ముడులన్నింటినీ ఏకకాలంలో విప్పడం దుర్లభం కాబట్టే, దౌత్యం ఒక అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనక్కి జారుతోంది. తాజాగా ఇరుపక్షాలు 60 రోజులపాటు కాల్పుల విరమణను పొడిగించే ఒక అవగాహనా పత్రం (ఎంఓయూ) చట్రాన్ని రూపొందించుకున్నాయని, దాని ప్రకారం హర్మూజ్‌ను దశలవారీగా తెరుస్తారని సమాచారం. ఈ ముసాయిదా ప్రకారం తొలి దశలో అమెరికా స్తంభింపజేసిన 12 బిలియన్ డాలర్ల ఇరాన్ నిధులను విడుదల చేస్తుంది. జలసంధిలో మందుపాతరల తొలగింపు మొదలవుతుంది. నౌకాదళ దిగ్బంధం ఎత్తివేయబడుతుంది. అయితే ఈ చట్రంపై ఇంకా సంతకాలు పడకపోవడం, దాని కట్టుబాటు స్వభావంపై స్పష్టత లేకపోవడం.. ఈ ఒప్పందం ఎంత సున్నితమైన దారంపై వేలాడుతోందో తెలియజేస్తున్నాయి.

మరి ఈ పరిణామాల గమనమెటు? మూడు దారులు కనిపిస్తున్నాయి. మొదటిది -పెళుసైనదైనా ఒక శాంతి. ఇరుపక్షాలూ ఆర్థిక, వ్యూహాత్మక ఒత్తిళ్ల కారణంగా ముసాయిదాపై సంతకం చేసి, దశలవారీగా హర్మూజ్ తెరిచి, అణు చర్చలకు మార్గం వేయడం. ఇది జరిగితే చమురు ధరలు స్థిరపడి, ప్రపంచ వాణిజ్యం ఊపిరి పీల్చుకుంటుంది. రెండోది -తిరిగి యుద్ధం. ముసాయిదా భాషపై ఏకాభిప్రాయం కుదరకపోతే, లేదా బందర్ అబ్బాస్ తరహా దాడులు మరికొన్ని జరిగితే, పెళుసైన విరామం పగిలి ఘర్షణ మళ్లీ రాజుకునే ప్రమాదం ఉంది. మూడోది -'యుద్ధమూ కాదు, శాంతీ కాదు' అన్న సుదీర్ఘ అనిశ్చిత స్థితి. కాల్పుల విరమణ పొడిగింపులు, దిగ్బంధం, దాడుల చక్రం, ముగియని చర్చలు.. ఈ మూడింటి మధ్య ప్రాంతం దీర్ఘకాలం కొట్టుమిట్టాడే అవకాశమూ ఉంది. ఈ మూడింటిలో ఏది వాస్తవ రూపం దాల్చుతుందన్నది అగ్రరాజ్యాల నాయకత్వ ఇంగితంపై, మధ్యవర్తుల నేర్పుపై, ఇరాన్ అంతర్గత నిర్ణయ ప్రక్రియ వేగంపై ఆధారపడి ఉంది. ఈ సంక్షోభం కేవలం రెండు దేశాల వ్యవహారం కాదు. హర్మూజ్ గుండా చమురు దిగుమతి చేసుకునే భారత్ సహా ఆసియా దేశాల ఆర్థిక ప్రయోజనాలు దీనితో నేరుగా ముడిపడి ఉన్నాయి. రుబియో భారత పర్యటనలో ఉండగానే ఈ ప్రకటనలు రావడం ఆ ముడి ఎంత బలమైందో గుర్తుచేస్తోంది. చివరగా, యుద్ధాన్ని ఆపడం సులభం కావచ్చు; కానీ శాంతిని నిలబెట్టడం దానికంటే వెయ్యిరెట్లు కష్టం. ఆయుధాల మౌనం నిజమైన శాంతి కాదు. అది శాంతికి ఇచ్చిన ఒక అవకాశం మాత్రమే. ఆ అవకాశాన్ని ఇరుపక్షాలూ సద్వినియోగం చేసుకుంటాయా? లేక మరో రక్తపాతానికి తెర తీస్తాయా? అన్నదే ఇప్పుడు ప్రపంచం ఎదురుచూస్తున్న ప్రశ్న. హర్మూజ్ ముడి విడితే మధ్యప్రాచ్యం ఊపిరి పీల్చుకుంటుంది. బిగుసుకుపోతే మాత్రం ఆ ఉద్రిక్తత మొత్తం ప్రపంచపు మెడకు చుట్టుకుంటుంది!! ■

## జీవన మార్గం



# ప్రశాంతత కాదు.. అర్థమే నిజమైన గమ్యం


ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి వరకూ ఒకటే హడావుడి. పనుల ఒత్తిడి, బాధ్యతల భారం, తీరని కోరికలు. ఈ పరుగులో అలసిన మనిషి కల ఒక్కటే.. 'ఏ చీకూచింతాలేని నెమ్మదైన జీవితం'. ఒత్తిడే లేకపోతే అదే స్వర్గం అనుకుంటాం. కానీ ఈ ఆలోచనే మూలంగా తప్పేమో అంటారు ప్రఖ్యాత మనస్తత్వవేత్త విక్టర్ ఫ్రాంకిల్. 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' గ్రంథంలోని ఆయన మాట మన దృక్పథాన్నే తలకిందులు చేస్తుంది. 'మనిషికి అవసరం ఒత్తిడిలేని స్థితి కాదు; తను నమ్మిన ఒక గొప్ప లక్ష్యం కోసం నిరంతరం పోరాడటం'. ఈ మాటల వెనుక రక్తమాంసాల అనుభవముంది. 1905లో వియన్నాలో పుట్టిన ఫ్రాంకిల్ న్యూరాలజిస్ట్, సైకియాట్రిస్ట్. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీల నిర్బంధ శిబిరాల్లో ఆయన అక్షరాలా నరకాన్ని చవిచూశారు. కళ్లముందే కుటుంబ సభ్యులు ప్రాణాలు కోల్పోతున్నా, మరణం వెన్నాడుతున్నా ఆయన బతికి బట్టకట్టారు. ఆ చీకటి రోజుల్లో ఆయన కనుగొన్న సత్యం -శారీరక బలం ఉన్నవాళ్లు కాదు, 'ఇంకా బతకడానికి ఒక కారణం' ఉన్నవాళ్లే చివరివరకూ నిలబడ్డారని. ఆ అనుభవం నుంచే 'లోగోథెరపీ' పుట్టింది. దాని సారాంశం ఒక్కటే -జీవితంలో అర్థాన్ని వెతుక్కోవడమే మనిషి మూల ప్రేరణ.

ఒత్తిడిని మనం వెంటనే చెడుగా ముద్రవేస్తాం. కానీ ఫ్రాంకిల్ దాన్ని రెండుగా విడదీస్తారు. మొదటిది -అర్థంలేని వెట్టిచాకిరి మోసే అలసట; ఇది మనిషిని కుంగదీస్తుంది. రెండోది -ఒక ఆశయం కోసం పడే తపన; ఇది లోపలినుంచి దృఢపరుస్తుంది. 'బతకడానికి ఒక బలమైన కారణం ఉన్నవాడు ఎలాంటి కష్టాన్నైనా భరించగలడు' అన్న నీషే మాటను ఆయన గుర్తుచేస్తారు. అంటే బాధను తొలగించడం కాదు -దానికి ఒక అర్థాన్ని కనుగొనడమే అసలు మందు. ఈ ఆలోచన డిజిటల్ యుగంలో మరింత ప్రాసంగికం. చేతిలో ఫోన్, వేలికొసన ప్రపంచం, కావాల్సినవన్నీ క్షణాల్లో. అయినా మనసులో ఎక్కడో వెలితి. ఎందుకంటే మనం వెతుకుతున్నది సౌకర్యాన్ని, సార్థకతను కాదు. అన్నీ ఉన్నా అర్థం లేని జీవితం విసుగును, శూన్యతను మిగుల్చుతుంది. అదే ఒక బాధ్యతను మోస్తున్నప్పుడో, కొత్త కళ నేర్చుకుంటున్నప్పుడో, ఇతరులకు చేయూతనిస్తున్నప్పుడో కలిగే ఒత్తిడి మనల్ని చైతన్యవంతంగా ఉంచుతుంది.

దీనికి నేటి వాస్తవాలూ బలమిస్తున్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్-2025' ప్రకారం, 2030 నాటికి ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాల్లో దాదాపు 39 శాతం మారనున్నాయి. అంటే నిన్నటి నైపుణ్యాలు రేపటికి సరిపోవు. ఇలాంటి వేగంగా మారే కాలంలో 'సవాళ్లే లేని జీవితం కావాలి' అనుకోవడం భ్రమ; 'ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనే సత్తా కావాలి' అని ఆశించడమే తెలివి.

అందుకే మూడింటిని అలవరచుకోండి. ఒకటి -గమ్యం ఎంచుకోండి. మీ సుఖం కోసమే కాకుండా కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే పనిని బాధ్యతగా భుజాన వేసుకోండి; అదే రోజూ మిమ్మల్ని పడకనుంచి లేపుతుంది. రెండు -కష్టాన్ని గురువుగా చూడండి. ఏ పని కష్టంగా ఉన్నా, అది మిమ్మల్ని శపించడం కాదు. ఓర్పు, క్రమశిక్షణ నేర్పుతోందని గ్రహించండి. మూడు విశ్రాంతిని గమ్యం చేయకండి. విశ్రాంతి అవసరమే, కానీ అది తర్వాతి పోరాటానికి ఇంధనంలా ఉండాలే తప్ప జీవిత పరమావధి కాకూడదు.

ఫ్రాంకిల్ సందేశం ఒక్కటే -మనిషి సుఖాన్ని అనుభవించడానికి కాదు, తన ఉనికికి అర్థాన్ని వెతుక్కోవడానికి పుట్టాడు. ఆ అన్వేషణలో ఎదురయ్యే ప్రతి సవాలూ మనల్ని మరింత పరిణతి చెందిన మనిషిగా మలుస్తుంది. కాబట్టి ఒత్తిడిని చూసి వెనకడుగు వేయకండి. ఒకవేళ అది మీరు సరైన దారిలో నడుస్తున్నారనడానికి సంకేతం కావచ్చు. ప్రశాంతత చివరి గమ్యం కాదు -అర్థమే అసలైన మజిలీ.



సమయాన్ని లెక్కిస్తూనే ఉండాలి. ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావిస్తూనే ఉండాలి. వృథా గడిపిన ప్రతి క్షణం తిరిగి రాదని గుర్తిస్తూనే ఉండాలి. ఇవన్నీ ఒకెత్తు.. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం మరో ఎత్తు. ఎంత తెలిసినా.. ఎంత అర్థమైనా.. చేతిలో ఉన్న క్షణాన్ని పట్టుకోనంతవరకూ అవన్నీ వట్టి మాటలే. గడియారం ముళ్లు ఆగవు.. మన కోసం వేచి చూడవు. నిన్నటిని తలచుకుంటూ, రేపటిని ఊహిస్తూ కూర్చుంటే.. చేతిలోని ఈ క్షణం కూడా జారిపోతుంది. సమయాన్ని గెలిచిన వాడే జీవితాన్ని గెలుస్తాడు.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# పక్షులు కాదు.. పండ్లే!



ఆకాశం నుంచి హెలికాప్టర్లు దిగుతున్నాయా అని కళ్లు నులుముకుంటారు -కానీ అవి హోలాంగ్ చెట్టు పండ్లు! ఆగ్నేయాసియా అడవుల్లో 60 మీటర్ల ఎత్తుకు ఎదిగే ఈ మహావృక్షం తన విత్తనాలను రెండు రెక్కల పండ్ల రూపంలో గాల్లోకి వదులుతుంది. కింద పడకుండా ప్రొపెల్లర్‌లా గిర్రున తిరుగుతూ, దూరంగా సారవంతమైన నేలపై వాలి కొత్త మొలకకు సురక్షిత చోటు వెతుక్కోవడమే వాటి ఎత్తుగడ! కోట్లాది సంవత్సరాల పరిణామం తీర్చిదిద్దిన ఈ 'డ్రోన్ల దండు' ఎండాకాలంలో నింగినుంచి జాలువారే దృశ్యం కనువిందు. మన అస్సాం రాష్ట్ర వృక్షం కూడా ఇదే. హెలికాప్టర్ పండ్లను చూడాలంటే అక్కడికే వెళ్లాలి!





# అందుకే.. ఓకే చేశాను!

టాలీవుడ్ టాలెంటెడ్ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్లో సంగీతం అందిస్తూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఒక్క సంగీత దర్శకునిగానే కాకుండా సినిమా హీరోగానూ తాను ఇప్పుడు ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. బలగం దర్శకుడు వేణు యెల్దండితో చేస్తున్న విలేజ్, డివోషనల్ డ్రామా 'ఎల్లమ్మ' సినిమాతో దేవిశ్రీ ప్రసాద్ వెండితెరకు హీరోగా పరిచయం కాబోతున్నారు. అయితే అనేక డిస్కషన్స్‌తో హీరోగా మారాలని డిసైడ్ అయ్యిన దేవిశ్రీ ప్రసాద్ అసలు ఎల్లమ్మ అనే సినిమా ఎందుకు ఓకే చేశారు అనేది బలమైన కారణం ఇప్పుడు రివీల్ చేశారు. తన తండ్రి సత్యమూర్తి పుట్టిన ఊరు వెదురుపాక. అక్కడి మూలాలు, సంస్కృతులు కారణంగానే ఎల్లమ్మ అనే సినిమాకి ఎస్ చెప్పడానికి ప్రధాన కారణం అని రివీల్ చేశారు. ఇక దీనిపై రిలీజ్ చేసిన ఇంట్రెస్టింగ్ గ్లింప్స్ కూడా ఇప్పుడు అదిరింది. ఇక ఈ సాలిడ్ సబ్జెక్టులో తాను హీరోగా నటిస్తుండడమే కాకుండా సంగీతం కూడా అందిస్తున్నారు. అలాగే దిల్ రాజు ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# విజయ్‌ని కలిసిన కనగరాజ్

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తమిళగ వెట్రి కజగం అధినేత, దళపతి విజయ్‌ను ప్రముఖ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌కు ఆయన స్వయంగా కలిసి తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్‌తో దిగిన ఫొటోను షేర్ చేసిన లోకేష్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ అన్నా నీకు శుభాకాంక్షలు అంటూ లోకేష్ రాసుకొచ్చాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మాస్టర్', 'లియో' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌లుగా నిలిచిన సంగతి తెలిసిందే. కేవలం దర్శకుడిగానే కాకుండా విజయ్‌తో లోకేష్‌కు ఎంతో కాలంగా మంచి ఆత్మీయ అనుబంధముంది.




మౌని రాయ్


# మా అమ్మకు అంకితం!

తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ మరోసారి వార్తల్లో నిలిచింది. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమానుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన 'వదలనే' సాంగ్ లాంఛ్ ఈవెంట్లో చిత్ర బృందం పాల్గొంది. కార్యక్రమంలో యాంకర్ స్రవంతి చొక్కారపు అక్కడికి వచ్చిన నటీనటులను ఒక ఆసక్తికరమైన ప్రశ్న అడిగింది. "ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారు?" అని ప్రశ్నించగా.. శ్రీ గౌరిప్రియ సమాధానమిస్తూ భావోద్వేగానికి లోనైంది. శ్రీ గౌరిప్రియ మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను" అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు, నెటిజన్లు శ్రీ గౌరి ప్రియ ధైర్యాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. కాగా, హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.




# అప్పలసూరి.. అలా అంకితమయ్యాడు

రామ్‌చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం పెద్ది ఇప్పుడు గ్రాండ్ రిలీజ్‌కి రానుంది. అయితే సినిమాలో దర్శకుడు బుచ్చిబాబు సానా సాలిడ్ తారాగణం ఎంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. విజయనగరం మాండలికంలో ప్లాన్ చేసుకున్న ఈ సాలిడ్ సబ్జెక్టులో ఒకొక్కరికి ఒకో పవర్ఫుల్ పాత్రని బుచ్చిబాబు డిజైన్ చేశారు. అయితే వారిలో నటుడు జగపతి బాబు పోషించిన అప్పల సూరి కూడా ఒకటి. షాకింగ్ మేకోవర్ సినిమాలో పవర్ఫుల్‌గా కనిపిస్తున్న ఈ పాత్ర పెద్దికి అంకితం అయ్యిపోయింది అని జగపతి బాబు ఇంట్రెస్టింగ్ పోస్ట్ చేశారు. ఈ సినిమాకి తన డబ్బింగ్ పనులు పూర్తి చేస్తున్నట్టుగా డబ్బింగ్ స్టూడియో నుంచి దర్శకుడు బుచ్చిబాబు సానా పర్యవేక్షణలో సాగిన వీడియోని పోస్ట్ చేసి ఇంట్రెస్టింగ్ లీక్ అందించారు. దీనితో తన వీడియో పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా వృద్ధి సినిమాస్ నిర్మాణం వహించారు. అలాగే ఈ జూన్ 4న పాన్ ఇండియా లెవెల్లో సినిమా విడుదల కాబోతుంది.





# వాటెబౌట్ విశ్వంభర?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం మన శంకర వరప్రసాద్ గారు సెన్సేషనల్ హిట్ అయ్యిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం తర్వాత ఈ ఏడాదిలోనే మరో క్రేజీ ప్రాజెక్ట్ దర్శకుడు బాబీ దర్శకత్వంలో మెగాస్టార్ షురూ చేసేసారు. భారీ లెవెల్లో లాంచ్ అయ్యిన సినిమా ఆ తర్వాత రోజునుంచే షూటింగ్ మొదలు పెట్టుకొని ఫుల్ స్వింగ్‌లో ఇప్పుడు కొనసాగుతుంది. అయితే ఇవన్నీ బాగానే ఉన్నాయి కానీ అసలు ఈ రెండిటికంటే ముందే మొదలై పూర్తి చేసుకున్న భారీ ఫాంటసీ సినిమా 'విశ్వంభర' అనే సినిమా ఒకటుందని ఇపుడు ఫ్యాన్స్ మరిచిపోయేలా పరిస్థితులు మారుతున్నాయి. ఇంకా ఈ సినిమా విడుదల కాకపోవడం కనీసం విడుదల ఎప్పుడు అనేది కూడా క్లారిటీ లేకపోవడం బాధాకరం. దీనితో ఇంత ఆలస్యం అవుతున్న ఈ ప్రాజెక్ట్ క్రమంగా తగ్గిపోతుంది. ఆల్రెడీ సమ్మర్ రిలీజ్ అని కన్ఫర్మ్ చేశారు కానీ ఇప్పుడు చూస్తే ఈ రేస్‌లో వచ్చే పరిస్థితి అస్సలు లేదు. కానీ కనీసం విడుదల ఎప్పుడు అనేది అయినా క్లారిటీ ఇస్తే అప్పటికి ఫ్యాన్స్ కూడా ప్రిపేర్డ్‌గా ఉంటారు. మరి సినిమా విడుదల ఇంతలా ఆలస్యం అవుతుండడానికి కారణం ఏంటి అనేది రివీల్ కావాల్సి ఉంది.




# దానికోసమే ఎదురు చూస్తున్నా

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన చిత్రం 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద సంచలన రికార్డులు సృష్టిస్తోంది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులనుంచి భారీ స్పందన లభించింది. మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ యాక్షన్-ఎమోషనల్ డ్రామా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల పరంగా దూసుకుపోతోంది. ఇప్పటికే భారీ కలెక్షన్లు నమోదు చేసిన ఈ సినిమా ఇప్పుడు రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టే దిశగా పరుగులు పెడుతోంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించి తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. సక్సెస్ మీట్‌లో మాట్లాడిన హీరో సూర్య.. ఈ ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. దర్శకుడు ఆర్జే బాలాజీ చెప్పిన కథ తనను మొదటి వినిపించిన క్షణంనుంచే ఆకట్టుకుందని అన్నారు. ఆర్జే బాలాజీ విజన్‌పై నాకు పూర్తి నమ్మకం వచ్చింది. ఆయన కథ చెప్పిన గంటలోపే నేను ఈ సినిమాకు ఓకే చెప్పాను. ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైన మొదటి రోజునుంచే అన్నీ చాలా పాజిటివ్‌గా జరిగాయి. సినిమా మంచి విజయం సాధిస్తుందని అనుకున్నాం. కానీ ఇంత పెద్దస్థాయిలో ప్రేక్షకులు ఆదరిస్తారని మాత్రం ఊహించలేదు అంటూ సూర్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ సక్సెస్ ఈవెంట్‌లో అభిమానులు ఎక్కువగా ఎదురుచూసిన అంశం 'కరుప్పు' సీక్వెల్ గురించే. ఇప్పటికే సోషల్ మీడియాలో రెండో భాగం వస్తుందా? అనే చర్చలు జరుగుతున్న వేళ సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. సీక్వెల్ గురించి ప్రశ్నించగా సూర్య నవ్వుతూ.. "రెండోభాగం రావాలని నేను కూడా అభిమానుల్లాగే ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ త్వరలోనే వస్తాయి" అని చెప్పడంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.



Printed, Published and Owned by VENKATESHWARLU VUPPALA, Printed at KRK Printers #2-3-703, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013, Published at # 502, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana -500029, Editor : VENKATESHWARLU VUPPALA, RNI NO: TELTEL/2021/81802, CELL NO: 8125551235, newsindiatelugudaily@gmail.com